# కింగ్ పిన్

రాజేశ్వర్రావు తన పేరు రాజేష్ అని మార్చుకున్నాడు. రాజేష్‌రోషన్ అని సంతకం చేసేవాడు, అతను తన సామర్థ్యం వల్ల ప్రమోషన్లుపొంది. హైయస్ట్‌రాంక్‌కి వెళ్లాడు, కూపీదారుల పైఅధికారిఅయాడు, సర్ ఆర్థర్‌కానన్ డైల్ కథలతనికి కంఠో పాఠంకొన్నాళ్లు క్రైం కాలేజీలో ట్యూటరుగా పని చేస్తూ కూపీ దారు లకి తర్ఫీ దిస్తున్నప్పుడు కానన్‌డైల్ కథలింకా చెప్పి, కూపీదారుల మనస్సుల్లో వుత్సుకతా తెలివితేటలూ పైకి తెచ్చాడు రోషన్ వారిలో కొంతమంది ప్రమోషన్లు పొంది, ఒకటీమ్‌గా యేర్పడ్డారు.

రాజేష్ అధికారి అయి, చేతికిందమనుషులేర్పడగానే మొదట చేసినపని, తనపేకమేడలు కూల్చినదెవరో పగటి కలల్లోంచి మేల్కొల్పినదెవరో, మానసికవ్యథకు గురిచేసిన దెవరో, అసలు వీరందరికి వెనక కింగ్ పిన్ యెవరో తెలుసు కోవాలని పట్టుదలకలిగి, చేతికింది కూపీదారులను పిలిపించి ఆర్డర్పు యిచ్చాడు.

అసలు కథటూకీగా నన్నా చెప్పాలిసార్. లేకపోతే అడి లిన బడ్డగొడ్లలాగా అయిపోతాం అని హాస్యమాడాడోకూపీదారు.

మీకు స్పెషల్ జీతం, స్పెషల్ రివార్డూ వుంటాయి.

బాగున్నదిసార్ థాంక్స్ కాని కథ చెప్పాలి, తప్పదు. అన్నాడు రెండో కూపీదారు,

అవని మీస్పేర్ టైమ్‌లోనూ: సెలవులభించినప్పుడూ ఇన్‌వెస్టిగేట్ చేస్తూపోవాలి కింగ్‌పిన్నును పట్టుకోవాలి.

యస్సార్. కానికథః అని మెదగోకున్నాడు, మూడో వాడు, "ఆయిన్వెస్టిగేషన్కయే ఖర్చులు నేనేభరిస్తాను. అని దిలాసాగా అన్నాడు అధికారి కుర్చీకి అనుకుని చేతులు తల వెనక వుంచి కలిపాడు యూనిఫామ్నించి తెల్లని చేతులు కని పించాయి. ముదురురంగు పటకావున్న వాచీ,

బాగుందిసార్, కట్టి కొట్టి తెచ్చే అన్నట్టుగా నన్నా చెప్పాలిసార్, యెంతసేపటికీ కథ మొదలెట్టడి ఏమిడై రెక్టరో వని నవ్వుదాచుకుంటూ ధైర్యశాలినాలుగో కూపీదారన్నాడు.

ఆనాడు పౌర్ణమి. రాత్రివదకొండైంది వారంతా ఆఫీసున్న క్వార్టర్సు పైభాగాన మేడమీదఆరుబయట వున్నారు. చల్లని నీలివెన్నెల అంతా కుర్చీలలో వున్నారు వారి మధ్యగుండ్రని బల్లవున్నది కుర్చీలకి మెత్తలున్నాయి బల్లమీద గాజుగ్లాసులూ సీసాలు, మంచుముక్కలున్న ఈగిల్ఫ్లాస్క్ పెద్దది, స్పూన్స్పూ ప్లేట్లూ వున్నాయి,

అపికానిస్తూ వినండి అన్నాడు డైరెక్టరు,

యస్సార్! అన్నారు ముక్తకంఠంతో. సంతోషంతో ఫోర్కులుగుచ్చి ఆమ్లెటీ ముక్కలూ, మసాలాకూరా, కైమా వుండలూ తింటూ, కాక్టెయిల్ కలుపుకుని, ఐస్క్యూబ్ వేసినిమ్మ చెక్కపిండి సేవిస్తూ చెవులప్పగించారు టీము అంతా సివిలి యన్ దుస్తుల్లో వున్నారు.

రోషన్ మెల్లిగా మంద్రస్వరంలో, దీర్ఘాలు తీస్తు కథాని కలా చెప్పసాగించాడు.

నేను వయసురాగానే సంపాదన పరుడినీ అయాను. చాలామంది నాచుట్టూ మూగి నాసంపాదానంతా మేసేస్తూవుండే వారు, చుట్టూ తామనుషులుండాలి ఒంటరితనం భరించ లేను అదొకబలహీనత. ఇగో, దయ మొహమాటం అవిగూడా హాని చేసేవి బాగా ఆలోంచించి, స్త్రీకి స్వార్ధముంటుంది, మగ వాడిలాగా గాదు అనుకుని నాసంపాదన కాపాడేందుకు ఒకస్త్రీని యెన్నికచేస్తే, దాన్నెవరూ మెచ్చలేదు. అది ఫవర్‌ఫుల్ కాబోతున్నదని భయపడిదాని పవర్ని మొగ్గలోనే తుంచాలని చూశారు.

మళ్లా ఆలోచించి ఆ స్త్రీని ఒకరహస్యస్థావరంలో వుంచి చూసివస్తువుండేవాడిని, ఉద్యోగధర్మం వున్నదిగదూ, యేదో ట్రైనింగ్ కావాలనీ పరీక్ష వ్రాయాలనీ అడ్డర్సు వచ్చాయి పోవాలి దూరానికి.

ఆ స్త్రీని కలుసుకుని చెప్పాను యెవరేమన్నా వినిపించు కోకు లెక్కచేయకు అండర్ గ్రౌండ్‌లో వుండాలికొన్నాళ్లు అది నీమంచికే, నిన్నెవరూయేమీ చేయలేరు, ఆ స్త్రీ సరేనని తలూపింది,

నా ఆత్మీయులతోనూ చెప్పాను. ఒకవేళ నాకొక స్త్రీ వున్నదని వీన్నా గలభాచేయరాదు లా ప్రకారం అది మిమ్మ ల్నేమీ చేయలేదు హక్కు ప్రకటించాలని రాదు మీమానాన మీరుండి, మీ ఆచారాలూ అలవాట్లూ కాపాడుకోండి,

కాని ఫ్రెండ్స్! నేను ట్రైనింగ్ అయి, పరీక్ష వ్రాసి నెగ్గి వచ్చేప్పటికి అంతా తారుమారైంది, గలాటా అయింది దొమ్మి జరిగింది. నాస్త్రీ తన బిడ్డతో మాయమైంది మూడు

జిల్లాలో కార్చిచ్చు అంటుకున్నట్టు గోలవినలేకపోయి ముందుమనిషేదీ? గోలా బాగలేదు. యెవరు మాటతప్పారో తెలియదు,

నాశక్తి యుక్తులుపయోగించి కార్చిచ్చు నార్పగలిగాను, కాళ్లు బలపాలు కట్టబు తిరిగి తిరిగి, ట్రైనింగ్ అయి వచ్చాగదూ, బాగా వుయోగపడింది, కూపీలాగి మస్టీలో తిరిగీ, డబ్బు ఖర్చుచేసీ స్త్రీనీ దాని బిడ్డనూ పట్టగలిగాను. వేరే స్థావరంలో దాచేశా గోల అణిగిందిగానీ ఫ్రెండ్స్! యిక్కడా అక్కడా పొగరాజుతూనే వున్నది. అసలు యింత పొగకీ, కార్చిచ్చుకీ కాకిగోలకీ కారకులెవరు అనే దుర్గ ప్రశ్నార్థకంగా మిగిలింది. కనిబెట్టాలని చూస్తునే వున్నా. కానివుద్యోగ నిర్వహణలో మునిగి కనిబెట్టలేకపోయినా అది ఒక్కరివల్ల అయేపని కాదేమోనని నిరుత్సాహపడ్డాను యుద్ధమువలన దుష్ఫలితములాగా చాలామంది నష్టపోయారు.

అంతామూడేళ్లకథ అదిట్రైం, మూడుజిల్లాలు అదిప్పేస్ ఇదంతా జరిగి ఓపుష్కరం పైనే అయినా అదుగ్ధా అమిస్టిరీ అలాగేవున్నాయి మీరొకటీముగా యేర్పడి మిస్టరీవిడదీసి, కింగ్‌పిన్నును డెడ్ ఆర్ యెలైప్ పట్టగలిగితే మంచి రివార్డిస్తాను అని తనకిండీ క్లాసూపూర్తి చేశాడు డైరెక్టరు.

పొట్టలు భర్తీ అయి, పీకనిండి అర్ధచేత నావస్థలోవున్న కూపీదారులు, తమ అధికారి లేవటంచూసి డిస్మిస్ చేస్తున్నాడని గ్రహించితామూ లేచారు. అన్నీ టేబిల్‌మీద ఖాళీగా పడివున్నాయి. చేతిరుమాలాలు పైకి తీసి మూతులద్దుకున్నారు కాబోయే టీము.

గుడ్‌నైట్‌సర్, రివార్డుకోసమన్నా సఫలీకృతులంకావాలి అన్నారు.

గుడ్‌లక్ యిన్ ప్రైవేట్ సెక్టర్ అన్నాడధికారి.

లోకాభి రామాయణం లాగే, అఫిషల్‌వర్క్, డ్యూటీ గూడా ముచ్చటగొలుపుతాయి హత్యలూ, స్కాములూ, బాంబు కేసులూ, బ్లాస్టులూ, కిడ్నాపులూ, సూయిసైడ్నూ పరిష్కరి స్తున్నాడు రోషన్ మిస్టరీలు విడిపోతున్నాయి డబ్బు కోసమే గాదు, కక్షతీరటానికి అవన్నీ చేస్తున్నారని అర్థమౌతుంది రోషన్‌కి.

ఈకొత్తటీమేంచేస్తున్నారో। కొంతవరకన్నా ముందుకి సాగారోలేదో. యెక్కడున్నావే గొంగళీ అంటే వేసిన చోటే వున్నానేకంబళీ అన్నదిట అలాగా ఒకడన్నా వచ్చి కొంతైనా ఫలించిందని చెప్పలేదే అని మథనపడు తున్నాడు. యెదురు చూస్తున్నాడు.

మొదటి అసిస్టెంటు స్వామి. చువ్వలాగావుంటాడు నవ్వ టం తెలియబలియనట్టు చూస్తాడు అటెన్షన్‌లో నిలబడతాడు కూచోమంటేనే కూచుంటాడు నిలబడిసెల్యూట్ కొట్టాడు.

కూచోవచ్చుస్వామి: అన్నాడు అధికారి.

థాంక్యూసర్ అని కుర్చీలో కూచుని టోపితీశాడు.

యెంతవరకొచ్చిందీ:

నా అభిప్రాయం మీకు నెప్పికలుగుతుందేమోనని మీస్త్రీని మీరు పట్టగలిగారు గనగ తక్కినవి అనవసరమని తెలియక పోతేనే మంచిదని.

కావచ్చు కాని సైకాలజీ తెలుస్తుంది. ఇంకా జనరల్ నాలెడ్జ్ గెయిన్‌చేస్తాము అది లాభిస్తుంది. అందుకని తెలుసు కోవాలనుకున్నాను. నొప్పి యెలాగూ కలుగుతుంది. నవ్వుతూ భరోసాయిచ్చాడు అధికారి.

సరేసార్ కింగ్‌పిన్ తేనెతుట్టే రేపినట్టు, సంఘానికి చీడ పురుగులంటి వాళ్లను రేపాడు మీరు మీస్త్రీని తెచ్చుకుని కాపా డేవ్పటికి ఆయన పేకమేడా కూలింది సార్. ద్రౌవదిదేవిని వేరు చేస్తే పాండవులు ఐకమత్యంకోల్పోయి తమలోతాము కలహిం చుకుని విడిపోయి వెళ్ళిపోతారు అర్ధరాజ్యం కోసం రారు, అని దుర్యోధనుడాలోచించినట్లు కింగ్‌పిన్ ఆలోచించాడు. అలా ఆలో చించి సైంధవుని సైకాలజీగల వారితో గూడుపుఠాణీచేశాడు. సరిగ్గా సైంధవుని వంటి ఒకస్త్రీ మీస్త్రీని మీకు దూరం చేయగలి గింది కానిమీరు భీముడు ద్రౌపదిని కాపాడినట్టు కాపాడారు స్త్రీని తెచ్చి సురక్షితస్థానంలో వుంచారు స్త్రీ సైంధనిది మీవ్వూరే మీరి లెటిల్ మీమదర్ వేపు అని నవ్వకుండా స్వామి చెప్తుండగా అధికారితో పని బడిన వారు లోపలికి వచ్చారు.

పని వున్నాదిసార్! మళ్లావస్తానంటూ స్వామి లేచి బిర బిరా వెళ్ళిపోయాడు.

వచ్చినవారు కుర్చీల్లో ఖైరాయించి సొద అందుకున్నారు

వినక తప్పదన్నట్టు తలూపుతూ శ్రద్ధగా వింటున్నట్టు చూశాడధికారి.

రాత్రినుంచి నిద్రలోవుండగా ఫోన్ మోగింది రోషన్‌కి మెళుకువవచ్చింది బెడ్‌పక్కనే బల్ల మీదున్న ఫోన్ అందుకున్నాడు "యస్ కిషేన్. నేనే". అని రిసీవర్ చెవికానించుకున్నాడు.

స్వామి మిమ్మల్ని కలుసుకుని వచ్చానని చెప్పాడు సార్ వానికి కలిగిన సంశయమే నాకూ కలిగింది సార్. నేనులాగిన కూపీ చెప్పనా వద్దా? అని హర్ట్ అవుతారేమోననీ, అని ఆగాడు కిషేన్.

వత్తిగిలిపడుకుని వింటున్నాడు అధికారి.

ఫరవాలేదు. చెప్పచ్చు యేంజరిగిందీ తెలుస్తుంది, వగ బట్టనుగదా కిషేన్! అన్నాడు.

దటీజ్ ఆల్‌రైట్‌సార్! మీకొక స్త్రీ అందటమేగాక లైఫ్ పార్ట్నర్‌గా స్థిరపడిందని మీమదరికి రూఢిగావార్త అందగానె, ఆమెచాలాభయపడిపోయారు ఆమెకలలన్నీ కల్లలైనాయి. వివశ అయారు హైపర్‌టెన్షన్ వచ్చింది సర్వస్ బ్రేక్‌డౌన్ వస్తుందేమోనని, ఆవుధృతం తగ్గేందుకు తన భయం తనయంగర్ బ్రదర్‌తోనూ, యంగర్ సిస్టర్స్‌తోనూ చెప్పి మీరు చేయగలిగింది చేయండి యెవరికీతెలియకుండా వాడిని మీటౌతుందా ఆమనిషి? మీరు దానిని వూదరపెట్టి తోలేయాలి చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభమా. నేను మీకు మద్దతుయిస్తాను. అని అంతకుముందున్న వైరం మాఫీచేశారు యెలెక్షన్లలో గెలుపే ముఖ్యంసార్ ఆపొత్తుతో కాకిగోల మొదలైంది ఆకాశరామన్న ఉత్తరాలు రవాణా అయాయి. మీకారెక్టర్ని యెస్సాసిక్ చేశారు పొగపెట్టారు మీస్త్రీ భయపడిపోయి, పొగకి ముక్కుమంట

పెట్టిపూదరభరించలేక అజ్ఞాతవాసంలోకి వెళ్లారు కాని మీరు వెత కటమనే యజ్ఞంచేసి యజ్ఞఫలం పొందారను కోండిసార్ అనినవ్వి సారీసార్ నేనుబోవాలి యెమర్జన్సీ కేసు హత్యసాల్వ్ చేస్తున్నాము అంటూనే రిసీవర్ పెట్టేశాడు కిషేన్ తనచేతిలోని రిసీవర్ వంక చూస్తూ అలోచించాడు అధికారి క్రేడిల్లో పెట్టేసి ముసుగు తన్నాడు,

కలలాగా కొన్ని ఘట్టాలు గుర్తువచ్చాయి, తన తల్లికి తైరుబోస్తూ అమెను అమెబంధు వులెలా వాడుకునేవారో తెలిసి వస్తుండగా నిద్రకమ్ముకొచ్చింది.

ప్రొఫెసర్ సత్యం రాజేశ్ స్నేహితుడు, మెడనెప్పి భరించలేక డాక్టరుకాలర్ వేసుకొమ్మనీ తగ్గుతుందనీ మెడబొమిన అరిగిపోయిందనీ గట్టిపడాలనీ చెపితే కాలర్‌వేసుకున్నాడు కాని క్లాసెస్ తీసుకోలేక పోయాడు మెడతిప్పేవీలులేదు. అందు కని ఐచ్ఛికంగా ఉద్యోగవిరమణచేశాడు పెళ్లాం శ్రీలతేమో పిల్లలకు సంబంధాలు చూసి పెళ్లిచేసితోలేసింది.

పెద్దమేడలోవుండలేక అప్‌స్టేర్స్ అద్దెకిచ్చి, డౌన్‌స్టేర్స్‌లో వుంటున్నారిద్దరు ఇంటిచుట్టూ పూలమొక్కలు, కూరపాదులో అరటిగెలది చెట్టు కొబ్బరిచెట్టు వున్నాయి వాటిని చూడాలి, అద్దె వాళ్లు స్వంత యిల్లు కొనుకుని వెళ్ళిపోయారు ఇంకా యెవరూ అద్దెకురాలేదు పనిమనిషి కనటానికి వెళ్ళిపోయింది వాచ్‌మన్ శలవు అడిగి పెళ్లికివెళ్లాడు. శ్రీలత మేడంతా శుభ్రంగావుంచి తోటపనీ చేయాల్సివచ్చింది. చేయలేకపోతున్నది, కాంది కుశీలుగా వచ్చిన ముగ్గురు పనికోసం వెతుకుతున్నారు

తక్కువ జీతానికి కుదిరారు యాసతెలుగు మాట్లాడుతారు. షెడ్ యిచ్చారు వారికి మంచి నీళ్లూ దీపం ఫ్రీ పని అంతా చేసి, తోటపనీ కారు తుడవటంగూడా చేస్తామన్నారు ముగ్గురూ. ప్రొఫెసరు సత్యం, పొద్దుపోక కోచింగ్‌సెంటర్లో ఉద్యోగం చేస్తూవుంటాడు, పొద్దున యేడున్నరకి వెళ్ళి పదిన్నరకల్లా వచ్చేస్తాడు సాయంకాలం వెళ్లక్కర్లేదు పార్ట్‌టైమ్‌జాబ్ పని వారు నిజాయితీగా వినయంగా కనిపించారు పక్షంగడిచింది.

అరోజున ప్రొఫెసర్ సత్యం జాబ్‌లోకి వెళ్లాడు మీటింగ్ వున్నది ప్రిన్స్‌పాల్‌గాని యమించాలని సభజరిగింది పన్నెండున్నరకి కారుతోలుకుంటూ యింటికి వచ్చాడుగేటూ వీధిగుమ్మం తీసి వున్నాయి లోపలికి కారు పోనిచ్చి, పోర్టికోలో ఆపాడు దిగి వెళ్లిగేటుమూసివచ్చి అనుమానిస్తూ లోపలికెళ్లాడు బెడ్ రూమ్‌లో శ్రీలత మర్డర్ చేయబడి కిందపడివున్నది చేతులు వెనక్కు కట్టేశారు మెడకునైలాన్‌తాడు బిగిసివున్నాది చెవుల రవ్వలకమ్మలు, చేతుల రాళ్లగాజులు, మెళ్లో పుస్తెలగొలుసూ నల్లపూసలగొలుసూ లేవు గోద్రేజ్‌బీరువా తాళంతీసివున్నది రొఖ్ఖంయాభైవేలూ, నగలు లక్షవిలువగలవీ ఒక పెట్టిలేవు పట్టుచీరలు పీడదీసి యింట్లో చిందవందరగా విసిరేయబడి వున్నాయి. హడావుడిగావెళ్ళి పోయినట్టున్నారు తలుపులు మూసిలేవు,

ప్రొఫెసరు సత్యం నిదానంగలవాడు. భయపడకుండా గాభరాపడకుండా వెళ్ళి ఫోన్ అందుకున్నాడు.

ఆకేసు రాజేష్‌రోషన్‌కి అప్పగించారు పోలీసుశాఖ సరిగ్గా నాల్గవరోజున, ముగ్గురు పనివారినీ, కాంది శీకులు భార్యాభర్తా

బావమరిది తొలు పెట్టెతో సహా, రైల్వే స్టేషన్లో రైలుకోసం యెదురు చూస్తూ, రైలువచ్చేవేళ, పట్టుబడ్డారు. పోలికలు, యెత్తు మాటతీరు, చేతులో పెట్టె దుస్తులతీరు, యెటునించన్నా పోలీసులొస్తున్నారేమోనని నాలుగు వేపులా చూచేతీరు, అడ దాన్నివదిలివెళ్తే మరొకళ్లు పెట్టిలాక్కోవచ్చునని రెండువేపులా భర్త తమ్ముడూ దగ్గరగా నిలబడి వుండటంవల్ల పట్టటం సులభ మైంది బెంగుళూర్ వెళ్ళబోతున్నారు ముగ్గురూ అంతత్వరగా నేరస్థుల ఆచూకీ కముక్కని పట్టించగలిగినందులకు అభినం దిస్తూ క్రైంబ్రాంచ్‌వారు ఆఫీసురూమ్‌లో కుర్చీలనిండా వున్నారు,

రోషన్ మూడవ అసిస్టెంటు పార్థవచ్చి అందరికిసెల్యూట్ కొట్టి ఆటెన్షన్‌లో నిలబడ్డాడు రోషన్ అతనివంక ప్రశ్నార్థకంగా చూశాడు, తాను తెచ్చిన ఫైల్ రోషన్ ముందు బల్లమీరుం చాడు పార్థ,

లారీ డ్రైవర్ని మర్డర్‌చేశారు సార్ విచారణ జరుగు తున్నది. వేళ్ళాలి, మీరడిగినవి ఫైలులోవున్నాయిసార్। అని మళ్లా సెల్యూట్ కొట్టి లాఠీ పట్టుకుని బూట్లు టకటక లాడిస్తు వెళ్ళిపోయాడు.

మరోగంటకి ఆఫీస్‌రూమ్‌ఖాళీ. అయింది. అప్పుడు ఫైల్ తీసిచూశాడు రోషన్ ముఖచిత్రమున్నది.

ఇతను మీదగ్గరబంధువేనన్నంత వర్కు కూపిలాగబడింది అయితే అదెట్టి బాంధవ్యమో యింకాలాగితేగాని తేలదు. ఈ మధ్యనే జరిగిన, కాందీశీకులు చేసిన హత్యకు యీవ్యక్తికి సంబంధ మున్నదంటున్నారు. ప్రొఫెసరుగారు వనివారి

కోసం వాకబ్ చేస్తున్నారని తెలిసి, పని వారిని కుదిర్చే బ్రోకర్ వంటి యీవ్యక్తి తక్కువజీతానికి యీ రెఫ్యూజీస్‌ని వారింట్లో పనికి కుదిరేట్టుచేయిగలిగాడని కూపీలాగాము. ఖూటీ యొంతషేర్. అందిందీ యింకా తెలియలేదు. ఇతనికి సినీఫీల్డులో వేషాలు కవళికలు మార్చేవారు పరిచితులున్నారు. ఇతనడిగి కావాల్సిన మేకప్ చేస్తారు. పే చేస్తాడు. ప్రస్తుతం పిండిమిల్లు నడుపుతున్నాడు అదీ వేషం ప్రొఫెషన్. పెద్ద ఆస్తేవుండేది. దాయాదులతో తగూపడి కోర్టుకీడ్చి వారిని క్షవరంచేసి తాను క్షవరమైనాడు. కొన్నాళ్లు ఫైటింగ్‌మాన్‌గా టెంపొరరీజాబ్ చేశాడు, బాగా నేవుండేవట ఫైటింగులు ఈవ్యక్తికి ఒకడే సుపుత్రుడు వాడికిచదువంటలేదు. కాని పిల్లనిచ్చారు. ఫామిలీ యేర్పడింది ఈపుత్రరత్నానికి యేకప్రాభినయం, మిమిక్రి బాగావచ్చు అందర్నీ అనుకరిస్తూ నవ్విస్తూ, ముఖ్యంగా పాలు పోసే స్త్రీలనీ, కూరలమ్మేసే అమ్మాయిలనూ అనుకరించి చూపి కొంత సంపాదన నేర్చాడు, ప్రస్తుతం పాల్‌బేరర్‌గా పాల పొట్లాలు సైకిల్ మీదప్రటితో తీసికెళ్లిడిస్ట్రిబ్యూట్ చేస్తున్నాడు అవీ టెంపొరరీలే, మతసహనమున్నది గనక, వర్ణబేధం పాటించదుగనక శవవాహకుడుగా త్వరగా అందుతాడు ఇతరమతాల వారిలోపరిచితులున్నారు వీరందరిసాయంతో ఐడెంటిటీ కను గొనాలని చూస్తున్నాము ఫోటోలోని వ్యక్తి స్వంతఖర్చుపై పూళ్ళెంబడి తిరుగుతూ, మనుషులను రెచ్చగొడుతూ, పొగ రాజేస్తు, పుట్టలేపులు పెడుతూ, పితూరీలు లేదీస్తు వుండటం హాబీగా, సైడు బిజినెస్సుగా గలవాడు. నుల్లా దర్శనం చేసు కుంటానుసార్. ప్రస్తుతానికింతే. ఫైలుమూసేసి తలపట్టు కున్నాడు రజేష్‌రోషన్, లారీడ్రైవర్ పేరు సాల్మన్. అతనివద్ద యీ ఖైవేల్మహార్డ్‌కాష్ కరెన్సీరూపంలో వున్నది, లారీ అతనికే

బాంకుఋణమిస్తే దాని సాయంతో కొనుక్కున్నాడు. పదేళ్లయింది బాంకుఋణం చెల్లించి ఒడ్డునబడ్డాడు ప్లాస్టిక్‌సామానూ స్టీలు పాత్రిలూ టోకున అమ్మే ఒకవ్యాపారి, యెక్కడెక్కడ వాటిని డెలివర్ చేయాలో చెప్పి లారీ నింపుతాడు డబ్బు చెల్లిస్తాడు లారీ అద్దెకింద సాల్మన్ ఒక క్లీనర్ని పెట్టుకున్నాడంతే లారీ మోకానిజం సాల్మన్‌కే తెలుసు అతనుకొన్నాళ్లో కవర్క్ షాపులో మెకానిక్‌గా పనిచేశాడు వ్యాపారి చెప్పినచోట్ల సామాను డెలివర్ చేసి వారిచ్చిన డబ్బు అందుకుని వచ్చి వ్యాపారికి అందజేస్తాడు మంచిపేరు సంపాయించాడు సాల్మన్.

ఆనాడు తిరిగివస్తు ఒక పల్లెదగ్గర లారీ ఆపి, యేదైనా తిని టీ తాగి వద్దామని అపాడు పొద్దూకింది లారీకీస్ జేబులో వేసుకున్నాడు కొద్దిదూరంలో టీ స్టాల్ అనే అక్షరాలూ పాకా కంటబడ్డాయి పాకాలో లాంతరువెలుగుతూ తీగకు వేలాడుతున్నది. క్లీనర్నిని వెంటబెట్టుకుని పాకలోకి వెళ్లాడు సాల్మన్. బల్లమీదకూచున్నారు యెదురుగా టేబిల్ ఒక పాతికేళ్లమ్మాయి, యిద్దరికీ మంచినీళ్లగాసులుంచి లోపలికెళ్ళి పకోడీలూ, చిటిగారెలు ప్లేట్లలో పెట్టితెచ్చి యెదురుగావుంచింది. శనగపచ్చడి గిన్నె దానిలో గరిటవేసి దగ్గరుంచింది, మళ్లా వెళ్లిటీ చేసి వేడి వేడి టీ గ్లాసులు తెచ్చి యెదురుగా పెట్టింది.

చాలా రుచిగావుంది, కరకరలాడుతున్నాయి పకోడీలూ గారెలూ. కడుపు నిండాతిన్నారు టీ తాగారు పచ్చడిచాలా రుచి అల్లం! పచ్చిమిరపకొత్తిమీర వాసనతో బాగున్నది.

తాగేందు-కాఫీ లేదా! అని డబ్బు బల్లమీదుంచి కుడిచేతితో సీసాయెత్తి నోట్లోపోసుకుంటున్నట్లు చూపాడు సాల్మన్ సరం జామావచ్చేసింది.

కానీయ్! అని క్లీనర్ వంకచూస్తు తలవూపితాను మొద లెట్టేశాడు అదీ చాలా సంతోషమూ వుత్సాహమునిచ్చించి, లారీ వేపుచూసి, ఆ అమ్మాయి వేపు చూశాడు సాల్మన్.

క్లీనర్ బల్లమీదికి ఒరిగి పడుకున్నాడు డ్రైవర్ చేతివాచీ చూసుకుంటే యెనిమిదిన్నర యాభై నోటు జేబులోంచి తీసి చూపుతూ ఆ అమ్మాయిని లారీవేపు రమ్మని సంజ్ఞ చేశాడు డ్రైవర్.

సరిగ్గా అప్పుడు పాకలో పత్నించి ఒక పఠాన్ వేషగాడు వచ్చాడు. అది నాభార్య రాదు. అన్నాడు.

ఒంటరిగా యెందుకున్నారు నువ్వేయెందుకు సర్వ్ చేయలేదు. దాన్ని యెరపెట్టావెందుకు డబ్బుకోసమేగా పంపించు అనిలేచాడు డ్రైవరు. తూలు తున్నాడు. కొంత దూరమే వెళ్లాడు. వెనకనించి పఠాన్వచ్చి పట్టేశాడు. కాని డ్రైవర్ బలంగా వున్నాడు దృఢకాయుడు. ఇద్దరూ పెనగు లాడారు, మల్లయుద్ధం జరిగి ది. డ్రైవరికి కడుపులో తిప్పు తున్నది. పెద్దవాంతి అయింది పఠాన్నినెట్టి కి-దపడేశాడు. మళ్లా ముందుకెళ్లాడు నీళ్లు పటాకి ఫూల్. అని అరిచాడు లారీ దగ్గ కి పోతున్నాడు కొన్ని అడుగులు పఠాన్ వచ్చి పట్టు కున్నాడు తాను పోవాలి లారీలోకి డ్రైవర్ తోసిన తోపుకి దూరంగా పోయిపడ్డాడు దులుపుకుంటూ రేచాడు డ్రైవర్

లారీతలుపు తీస్తున్నాడు వెనకనించి వచ్చివతాన్ పొడిచాడు డ్రైవర్ వెనక్కుతిరిగి వతాన్‌గొంతురెండు చేతులతో పట్టుకుని నులిమేస్తున్నాడు వతాన్ మరోకత్తితో డ్రైవర్ పొట్టలో పొడిచాడు. డ్రైవరు పడిపోయాడు రాత్రి తొమ్మిదైంది.

రాత్రి పన్నెండింటికి క్లీనర్‌కి తెలివివచ్చింది. యెవరూ కనబడలేదు. చీకటి దూరానరోడ్డు మీదలారీ మెరుస్తూ నక్షత్ర కాంతిలో కంటబడింది క్లీనరుకి అంతా గుర్తువచ్చి, తన యజమానికోసం చూసి, లారీలో పడుకున్నాడని వూహిస్తూ వెళ్లాడు డ్రైవరుమీద పడిపోయాడు క్లీనర్‌కియెక్కువ వయస్సులేదు ఇకపైలోపే. భయపడిపోయినాడు చొక్కాకి రక్తం అంటింది. పోలీస్‌స్టేషన్ వేపు పరుగెత్తాడు అదోవవపోతే వస్తుందిగుర్తై యెదురుగా లారీ హెడ్‌లైట్స్‌వేస్తూ వచ్చింది. చేతులూపుతూ అడ్డంవెళ్లాడు లారీ ఆగింది మోటార్‌సన్నవతూనే వున్నది తడబడుతూ సంజ్ఞలు చేస్తు డ్రైవర్‌తో చెప్పాడు క్లీనర్. వాడిని పైకి లాగి యెక్కించుకుని లారీవున్న వేపు వచ్చి ఆగారు డ్రైవర్‌దిగి సెర్చిలైట్ తీసి వులిగించి అంతా తిప్పిచూశాడు.

లారీలో డబ్బుంచాడా నీబాస్? అనడిగాడు_

వుంచాడు యాభైవేలు సిటీచేరగా వ్యాపారికాడబ్బు అప్పంగించాలి వందరూపాయల నోట్లన్నీ అన్నాడేడుస్తూ_

రా పోయి పోలీసు స్టేషన్లో రిపోర్టివ్వాలి అని క్లీనర్ని యెక్కించుకుని, తన క్లీనర్‌తో సహావెళ్లాడా లారీ డ్రైవర్ రిపోర్టు యిప్పించాడు అని ముగించాడు యస్సై జనార్దన్ హెడ్డు మరి కొన్ని వివరాలు చెప్పాడు,

రోషన్ వింటున్నట్టిలేడు కాళ్లాడిస్తున్నాడు కిటికీలోంచి అవతలకబడేపార్క్ చూస్తున్నాడు లేదా వాకిలి వ తీచూస్తాడు వాకిలి అవతల వరండాలో ఒక సివిలియన్ పచార్లుచేస్తు కని పించాడు

రోషన్ బల్లమీద తబలావున్నట్టు వేళ్లు కదిలించితల ఆడిం చాడు నవ్వుతూ చూశాడు ఆ ఫైల్ను తిరగేశాడు.

ఇంతమటుకు కేసు పర్ఫెక్ట్‌గా సాల్వ్‌గాలేదండీ మరునాడు వెళ్ళి యంక్వయరీ చేద్దామని చూస్తే పాక అయితే వున్నది గానీ మనుషులెవరూలేరు ఫర్నిచరూ లేదు పాత్రిలూలేవు పొయ్యీలేదు అంతా జాలంలాగా తోచింది అని ఆశ్చర్యం వెలి బుచ్చాడు యస్సైని

వేలి ముద్రిలూ సరిపోలేదు. లారీ తక్కువధరకమ్మించి తనడబ్బు తాను తీసుకుని మిగిలినది డ్రైవర్ భార్యా సోఫియా కిప్పించాడు సీటీలోని వ్యాపారి, ఆయనెక్కడ దూరాన హై పాలో వున్నాడుట అలావిచారం వెల్లడిస్తు బ్రీఫ్‌కేస్ ఓపెన్‌చేసి ఫోటోలొక్కొక్కటే అందించాడు యస్సైని

శాంబరీ లారీ సర్వీస్ అని లారీమీదా అక్షరాలు కనిపిం చాయి పాక నేలమీదగుర్తులు పాదాల గుర్తులు పెనగులాట గుర్తులు. క్లీనర్ పరుగెత్తిన గుర్తులు రక్తపు మడుగు యెండి గడ్డకట్టిన బొమ్మ.

మీరేమైనా క్లూలు త్వరగా చెప్తారేమో త్వరగాసాల్వ్ అవుతుందని వచ్చాము అన్నాడు యస్సైని

అంతకు ఒకనెలముందే రెండు మర్డర్ కేసులు క్లూలు సంపాయించి పోలీసు శాఖమార్గం సుగమంచేశాడు రోషన్.

వాళ్లు మెచ్చి ప్రైవేట్‌గా విందు చేసుకుని మొమెంటో యిచ్చి అపరహోమ్స్ అని బిరుదిచ్చి పూల మాల వేశారు. రోషన్‌కి రోషన్‌కి పబ్లిసిటీ యిష్టం లేదు దాని వల్లనష్టమున్న దని చెప్పాడు అందుకని .ప్రైవేట్‌గా అంతా చేసుకున్నారు

వేలి ముద్రిలూ, పోలికలూ రెండుమూడుసార్లు చూశాడు రోషన్. సరిగా స్థిరంగా కూచున్నాడు.

మీరు అసలు మనిషిని వదిలేసి రాంగ్ పర్సన్ వేలి ముద్రలు తీసి కంపేర్ చేశారు, అందుకని చీకట్లోవున్నారు. కేసందుకే జటిలమైంది అన్నాడు,

మీకు అమనిషెవరో తెలుసునా టీస్టాల్‌లో వున్నవాడం టారా? శ్రీయెవరు మిస్టరీ విడదీసి నేరం మోపి అరెస్ట్ చేయాలి దొరుకుతారంటారా?

ఆసిటీలోని వ్యాపారే హంతకుడు వాడి వేలిముద్రలు తీసి కంపేర్ చేయండీ తేలిపోతుంది. వేషం వేశాడు పఠాన్ గాదు, యాసగా మాట్లాడలేదే శ్రీయా. వాడి యెకాంప్లిస్ ఒక విధంగా స్పై అటుగా వెళ్ళే వారిని లూర్ చేసి తాగించి డబ్బు కొట్టేయుటం పథకం. అటువంటివి చేతిపైన ఒక మనిషిని తెచ్చి అక్కడుంచుతాడు దానికి భాగము రక్షణాయిస్తాడు. డబు పోయిందన్నారు లారీ అమ్మించింది వాడేనని తేల్చారు. తేలిగ్గా లక్ష సంపాయించి వుండాలి దానికిస్తే మహా అయితే ఓవెయ్యి ఒకరాత్రికి యిస్తాడు అటువంటి పథకాలులేనే ప్రోఫెష

నల్సుంటారు. వ్యాపారము నేటి కవర్ ఫైన్‌లో మందు కలిపితే తర్వగా తెలివి తప్పి అశక్తులౌతారు డ్రైవర్ బలంగలవాడు గనక యెదిరించ గలిగాడు అలాచెప్తూ డ్రాయరుపొరుగులాగి నాల్గుఫోటోలందించాడు రోషన్.

ఆఫీసరు వాటిని పరిశీలిస్తున్నాడు,

ఆ వ్యాపారిమీద ఇన్సురెన్సు వారు కేసు పెట్టారు. ఇన్‌వెస్టిగేషన్ జరుగు తున్నది మీరు బోయి ఇన్సురెన్సువారితో చేతులు కలిపితే, మరికొన్ని విషయాలు తేలుతాయి ఋజువు చేయండి అని నవ్వాడు.

థాంక్స్ సర్ అని లేచి తన అనుచరులతో వెళ్ళిపోయాడు అధికారి.

వరండాలో తచ్చాడు తున్న మనిషి లోపలికొచ్చి సెల్యూట్ కొట్టాడు.

మీ అసిస్టెంటు రామసామి తాను ప్రమాదస్థలానికి, సహాయక చర్యలు చేయుటానికి వెళ్తూ నాకిఫైలిచ్చి కొన్ని విషయాలు గబగబా చెప్పి, మీకు చెప్పమని వెళ్ళిపోయాడుసార్, నేను రామసామి ఫెండుని పోలీస్ సెలెక్షన్స్ జరుగుతున్నాయి నేను సెలెక్టయేట్టు చూస్తానన్నాడు రామసామి రోషన్ ముందు బల్లమీద ఫైలుంచాడు.

కూచో కాఫీతాగు చెపుదువుగాని చాలా సేపువెయిట్ చేశావు అని లేచాడు రోషన్.

ప్లాస్టిక్ బుట్టలో నించి యీగిల్‌ఫ్లాస్కు తీసి కప్పుసాసరూ బల్లమీదుంచి కాఫీవంచాడు తానూ మరో కప్పులోకి వంచు

కున్నాడు. అదినెస్ కేఫ్ కాఫీ మంచి వాసనవస్తూ చిక్కగా వున్నది.

గోపాల్‌కూచుని థాంక్స్ చెప్పాడు. గోపాల్‌వయస్సు యిత పైవుండచ్చు చురుకైనచూపు కసరత్ చేసినట్టు కనపడ తాడు సాదా దుస్తులా చెప్పలూ.

రోషన్ ఫైల్‌తీసి చూశాడు. ఫోటోపై దృష్టిపడింది. ఒకతను పొట్టిగా బక్కగా వున్నాడు బ్రిష్టు మీసం వేలుదూర్చి గోక్కుంటున్నట్టు చిత్రం, చిక్కని నల్లనిక క్రాపూ మాసిన హాఫ్‌షర్టు, లుంగీ కుడిచేత్తో లుంగీ అంచు పైకిపట్టుకునివున్నాడు నల్లని పెదిమలు.

కింక్‌పిన్ యితన్ని బాగా ప్రోత్సహించి, చెడువార్తలు ప్రచారం చేసేందుకు కొద్దిగామనీ అందించేవాడట అంతేగాక యితనికి కుద్దిగా చుక్క అలవాటు చెశాడట అప్పుడప్పుడు వుమనీ సప్లయి చేసేవాడట కథలల్లి లేనిపోని నిందలు వేసి మనుషుల్ని విడదీయటం తనవారిని ఫ్లాటర్ చేసుకోటం యిత నికి అలవాటు ఇంకా బాచులరే గాక బాచులర్ డిగ్రీకోసం అడపాదడపా పరీక్ష ఫీజు కడుతూనేవున్నాడు గాని, కూచు న్నట్టు కనపడడు చెయిన్‌స్మోకింగ్ మీ మీదబాగా నేరాలు కల్పించి చెప్పి నమ్మించి మీహీరోయిన్ మీ కందకుండా దూ రంగా పారిపోయేట్టు చేయగలిగినవారిలో యితను ముఖ్యుడు. ఊళ్లవెంబడి తిరుగుతూ వీకుమైండ్ మనుషుల్ని యేడిపించి వస్తూవుంటాడు అని కాఫీ సిప్ చేశాడు గోపాల్.

రోషన్ తలెత్తిచూశాడు గోపాల్ లేచి కాఫీకప్పులూ సాసర్లూఫాసూ్క తీసికెళ్ళి కిన్‌చేసి తెచ్చి, విడిగావున్న బల్ల మీదుంచి వచ్చి చేతులు కట్టుకునిలబడ్డాడు.

యేమిటి? అనడిగాడు రోషన్

అచిత్రంలోని మనిషి ప్రస్తుతల కోచింగ్ పెటర్లో యింగ్లీష్ టీచర్‌గా జాబ్‌లో వున్నాడు.

ఒకబస్ నదిలో మునిగింది రామసామి గజయీతగాడు. మునిగిన వారిని వీలైనంత మందిని కాపాడి ఒడ్డుకుచేరుస్తు న్నాడు క్రేన్‌వచ్చింది బస్సును పైకి తీసింది, అదంతా పూర్తికాగానే హాస్పటల్లో చేర్చాల్సిన వారిని చేర్చి డ్యూటీ నుంచి రాగానే, మీరప్పగించిన పని విచారించి అచిత్రంలోని వ్యక్తి ద్వారా కింగ్‌పిన్ పతామరియు యింకావివరాలూ ప్రస్తుతం యెక్కడున్నదీ సేకరిస్తానని చెప్పమన్నాడు. అ చిత్రంలోని వ్యక్తి మీ హీరోయిన్‌కి గూడా బంధువేనని తెలిసిం దట అని నోరు మూసుకున్నాడు గోపాల్,

రోషన్ డ్రాయర్ పొరుగు లాగి నూరునోటు తీసిగోపాల్ కందించాడు శ్రమతీసుకుంన్నావు మళ్ళా కలుసుకుందాం అన్నాడు.

గోపాల్ నోటందుకుని థాంక్స్ చెప్పి నోటుజేబులో వుంచి వెళ్ళిపోయాడు.

రాజేష్‌రోషన్‌కి తీరికేలేదు. తను తెలుసుకోవాలనుకుని విషయం వెనక్కు పోయింది, మందు పాంరపేలి ఇద్దఱ

ఆఫీసర్లు, కాన్‌స్టేబిల్స్ ఆరుగు, డ్రైవరూ పోయారు సహా యం కావాలి విచారణ జరపాలి హెలికాప్టర్ కూలి, పొలిటీషి యన్, బ్యూరోక్రాట్, సిఐడి అభివృద్ధిలోకి రాబోతున్న బాల వటుడూ దివంగతులైనారు. బుర్రిపాలెంలో చంద్రావతి అనే స్త్రీ హత్యచేయబడి పొదలలోకానవచ్చింది. పోస్ట్‌మార్టర్‌కి పం పాల్సివచ్చింది ఇన్‌వెస్టిగేట్ చేస్తున్నారు. అయిదు నెలల నెత్తురుగుడ్డును చెత్తకుండీలో వదిలేశారు ఈగలుముసురు తుంటే ఆడుకునే పిల్లలు చూశారు జబ్బులు వ్యాపించకుండా దాన్ని పారేయించి, కుండీ శుభ్రం చేయించి క్రిమి సంహారక మందు చల్లించి ఆచుట్టుతాగూడా మందు చల్లించారు.

ఇవన్నీ దినపత్రికలో చదువుతూ, కొన్ని స్వయంగా కళ్లారాచూస్తూ రోషన్ తలపట్టుకున్నాడు ఇన్నిదురంతాలేమిటి, ఇంతఘోరమేమిటి ఇంత అవినీతి యేమిటి? జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపిగరీయసీ అన్నారే ఇదేం జన్మభూమి? ఇదేం స్వర్గం. దినపత్రిక తిరగేయాలంటేనే దడపుడుతున్నది చదివాక తలమొద్దుబారి. గుండె బరువెక్కి, ప్రమాదస్థలాలు చూసివస్తే మతిబోతున్నది. తలపట్టుకుని బల్లముందున్నాడు రోషన్. ఆఫీస్ ప్యూన్ వచ్చి ఫ్లాస్కుబల్లమీదుంచాడు కప్పు సాసరు యెదురుగా పెట్టాడు రెండుకప్పుల వేడివేడికాఫీతాగిం చాడు రెండు ఇన్‌లాండ్ కవర్లు యెదురుగా వుంచాడు ఫ్లాస్కూ కప్పుసాసరూ అందుకుని వెళ్ళిపోయాడు.

హాండ్‌రైటింగ్ తెలిసిందే లోకల్‌డెలివరీ, నాల్గవ అను రుడు వేణీమాధవ్ రాశాడు రోషన్ ఉత్తరం చింపివిప్పాడు. డీకోడ్ చేయినాగాడు రోషన్ పిన్‌కి నక్సలైట్ లేడీ ఫ్రెండున్నారు

అస్త్రీలు లాండ్ మైక్స్ పెట్టినట్టునట్టుగా, మీమీద మీస్త్రీకి వున్న గట్టి నమ్మకం పగిలి చెల్లాచెదరు కావాలని, మీహీరోయిన్ దాక్కునెట్టుచేసితే. అది పొగలాగా అయి మీకళ్లు కనపడకుండా చేసింది. ఆలేడీస్‌లో ఐకామెది మీవూరేసార్. ఆమెను పట్టేశాము అమెను టార్చరే చేసి, దయగా వున్నాట్టు నటించీ, మనీ గూడా అందించీ పిన్‌సతా తెలుసుకో గలిగాము బోను పెట్టాము అందులోకి రాకపోతే, చేసినదంతా వ్యర్థమౌతుందని దారికాచి వలవేసి పట్టేయబోతున్నాము పిన్నుని సఫలీకృతులముగా వాలని దీవించండి సార్ ఇహిహీ అని నవ్వుతున్న గుండ్రని ముఖం గీశాడు,

రోషన్ ఆరాటం కొంతతగ్గి పోయింది. రెండో ఉత్తరం విప్పాడు మీరడిగింది అయిపోయిందిసార్! హోటల్‌కా ఆఫీసుకా యెక్కడికి సరఫరా చేయాలి పిన్నుని హోటల్ అయితే యే హోటల్‌కి? రూమ్‌నంబర్. లేకపోతే యేదైనా అపార్ట్‌మెంటుకా దానిపేరు? లేదా దేవాలయానికా? శకుంతలాదేవి దుష్యంతుని దర్శించింది రాజదర్బార్‌లోకాదట ఆయన స్వంతభవనంలోట అలాగా పిన్నుని మీస్వంతభవనంలో చూడాలని ఆశిస్తున్నారా షాక్ తాకుతుందేమో సార్? గుండెను ముందే రాయిగా మార్చె యండి, షోడాసవస్తుందమీరు యెంగేజ్ చేసిన పాండవులూ వస్తున్నారు, ఛీర్స్‌సర్ మాకేమి బహుమానమిస్తారోనని నోరూరుతున్నాది యెందుకనంటే మేము మీరడిగిన సరుకుని మీముందుచబోతున్నాము. ఐదవ అనుచరుడు సహదేవ్,

షా; మీరుకోడ్ ప్రకారం సంకేతమివ్వచ్చు దినపత్రిక క్రైమ్‌చీట్ అనే కాలమ్‌లో వేయించవచ్చు గుడి. క్వార్టర్స్

భవనం, సత్రం, పూటకూళ్ళమ్మ యిల్లు యేదైనానరే చిత్రం నేను డీకోడ్ చేసుకోగలను,

రాజేష్‌రోషన్ తను భద్రందాచుకున్న జాతిరత్నాన్ని క్లిష్టపరిస్థితులనే చెకింగ్ వల్ల కాంతునీవే దాన్ని చూచుకోటానికి రహస్యస్థావరానికి వెళ్లాడు.

రత్నం అండర్ గ్రౌండ్‌లో వుండాల్సిన అవసరం తీరిపోయాక కడుపునిండా తిండితిని కంటినిండా నిద్రపోయి. మంచి దుస్తులేసుకుని, మేకప్ చేసుకుని, పిల్లల్ని ముద్దులాడుతూ వెల్వెట్ గుడ్డమీద కాంతులీనుతున్న డైమండ్‌లాగా కనబడింది రోషన్‌కి మోడరన్ పుమన్‌లాగా వున్నది జాబ్‌లో బిగించాడు గాని రోషన్. రత్నం కొన్ని నెలలకే రిజైన్ చేసి, వంటింట్లో దూరిహోమ్ ఫుడ్స్ లార్జ్ స్కేవ్ మీద తయారుచేసి షాపులోయిచ్చి రాసాగింది. మరోసారి రోషన్ యింకోమంచి జాబ్‌లో అమిర్చాడుగానీ, రత్నం మళ్లా రిజైను చేసింది, దాంతో రోషన్ ఛాయిస్ అమెకే వదిలేశాడు.

జాబ్ చేయాలని వుండదా రత్నా, వళ్లు అలిసిపోయేట్టు హోమ్‌ఫుడ్సెందుకూ తయారు చేయటం? అని అడిగాడు వచార్లు చేస్తూ,

పోనిద్దురూ. పిల్లల్ని పనివాళ్ళ మీదవదిలి వెళ్ళమేగా హోటల్ భోజనం మీరివ్వదలుచుకున్నంతే యివ్వండి. సరిపెట్టుకుంటా చాతనవను. అనిన వ్వేసింది.

ఇవాళ మీబర్త్‌డే అని స్పెషల్ వండాను వండాను. పండగజేసుకుందాము, స్నానం చేసి, కొత్త దుసులేసుకుని బల్లముందు నిలబడాలి. పిల్లలు టైమ్‌కివచ్చేస్తారు. ఇద్దరు అతి ధుబు భార్యా భా ర్తవస్తారు. పరదాగడుపుదాం అన్నది.

అలాగేకానీ రత్నా! నామానసికవ్యధకు కారకుడై వ కింగ్ పిన్ పట్టుబడ్డాడు షోడౌసుంటుంది. నీకు వినాలనీ చూడాలనీ ఉన్నదా అన్నాడు బూట్ లేసులు విప్పుతూ.

యెందుకూ? దండగ. అంతామనవాళ్లే జెలసీకిలోంగి పోయి యిగోను వంచలేక యేమి చేస్తున్నామని చూసుకోరు య్యేదో ఒడ్డెక్కి బాగానేవున్నాము నాకుచూడాలనీలేదు. వినాలనీ లేదు. టైమౌతోంది సిబడిసాబ్ నీళ్లు కాగినై. బాత్‌రెడీ అని లాక్కెళ్ళింది రత్నం.

నిర్జీత భవనంలో రాజేష్‌రోషన్ కుర్చీలో కూచుని వున్నాడు. గాలిపంకాలు తిరుగుతున్నాయి లైట్లువెలుగుతు న్నాయి. రాత్రివదిన్నర కిటికీలకు తెరలు బిగువుగావున్నాయి అది పెద్దహాలు, ఇంకా కుర్చీలున్నాయి రోషన్ ముందుబల్ల వున్నది మూలగా బల్లమీద ఫోను. మరోవేపు బల్లమీదఫాక్స్ యంత్రం గోడలకువాజులు, వాటిలో ప్లాస్టిక్ పూలూ భవనం చుట్టూవున్న పూల మొక్కలు సువాసనలు వంపుతున్నాయి. దిల్‌బహార్, పారుజాతం. నైట్‌కీప్, చంద్రికాంతలు లిల్లీ, కిటికీ తెరలుగాలికి కదులుతున్నాయి.

సరీగ్గా చెప్పినవేళకి అయిదుగురు అనుచరులూ.

నేరములో తలమానికమును నడిపించుకొచ్చారు. నిల బెట్టారు తలమీదకవర్ కళ్లు కనబడతాయి, మూతివరకేకవర్ ఇద్దరు చెరోవేపూనిలబడ్డారు. ఇద్దరు,పిస్టల్స్ మెడమీద ఒకటి కణతకి ఒకటి అనించినిలబడ్డారు. అయిదవ అతను ఫైల్ పట్టు కుని నిలబడి, సెల్యూట్ కొట్టి అటెన్షన్‌లో నిలబడ్డాడు. అయిదు గురు సంతోషంగావున్నారు మంచి దుస్తులు.

కవర్ తీసేయమన్నారాసార్? విడిగావున్న అనుచరు డడిగాడు.

"తీసేయచ్చు."

విడిగా వున్నవాడే వెళ్లి కవర్ తీసేశాడు రోషన్ పక్కగా టార్చ్ వెలిగింది. పిస్ మీద బడింది వెల్తురు.

రోషన్‌కళ్లు పెద్దవైనై కనుబొమలు కదిలినై పెదిమలది రినై. నోరెండింది. పెదిమలు నాలుకతో తడుపుకున్నాడు. బల్లమీదున్న ఐస్‌వాటర్ అందుకుని సగంతాగి గ్లాసు బల్ల మీదుంచాడు.

మాసిచిరుగులు పట్టిన ధోవతీ, అంతకంటే మాసిన గళ్ల షర్టు చిరిగి పాతవై అరిగినచెప్పులు నెరిసిన జుట్టు భుజాలను తాకుతున్నది జుట్టుబాగా పల్చబడింది మనిషినిండా ఆరడు గులు వలుపు వయస్సుయొక్కవకావటంవల్ల చిక్కినట్టు కన బడుతున్నాడుగానీ, లావుగాబలముగా వుండేవాడని వదులైన చర్మం, వుబ్బిననరాలు, కాళ్లకిందగ్లాండ్సు పనిచేయకపోవ టంవల్ల వేలాడేచర్మం, చెక్కిళ్ళమీద మాగెళ్లూ, చుట్ట పెది మలూ, డల్‌గా కనిపించే పెద్దకళ్లూ నుదుట మూడు విభూతి రేఖలూ మధ్యకుంకుమబొట్టూ, న్యయానా మేనమామ గజపతి

రోషన్ తన అనుచరుని వంక చూశాడు.

మునికనుసైగ తెలలి శివధనువును విరిచేరామునిలాగా. అనుచరుడు, ఫైల్స్ విప్పి, కాసెట్టిలాగా వినిపించాడు.

ప్రస్తుతం ఉద్యోగాల్పిపిస్తానని, పెద్ద పెద్దవాళ్లుతనకు తెలుసని యువకులను నమ్మిస్తూ కొంత ఆర్జనచేస్తున్నాడు పన్లు చేసిపెడతాననీ, పర్మిటిప్పిస్తాననీ పొలిటికల్ రాజ్యంలో బిగ్ నిగ్స్ తెలుసుననీ, కొంత శాతం వారికివ్వాల్సి వుంటుందనీ, సి.యమ్. పియె, సియస్ తనచిన్ననాటి సహాధ్యాయులనీ, వారివద్ద చనువున్నదనీ, మంచినీళ్లప్రాయంగా అసత్యాలు వల్లిస్తూ మరికొంత సంపాదన చేయ గల్గుతున్నాడు. కొద్దిమంది చేసిపెట్టగలగటం వల్ల తక్కినవారు బుట్టలోపడ్డారు. కాని గుంజటమనేది పదులలోంచి, వందల్లోంచి వేలల్లోకి పరుగుతీసింది పన్లునెరవేరాక కోరికలు తీరక వ్యథలపాలైన కస్టమర్స్ యీయనకోసం గాలిస్తున్నారు. లాగినరొక్కం కొంత తనస్వంతానికి వాడుకుంటూ, పిండిమిల్లు రన్ చేస్తున్నట్టు పురజనులకు చూపగలుగుతున్నాడు, అక్కడో మనిషిని జీతమిచ్చి వుంచాడు ఇంకాసొమ్ము మిగిలితే, నాటుబాంబులు తయారుచేయటం నేర్చిన యువకులను ప్రోత్సహిస్తూ మొనెటరీహెల్పు గూడా యిచ్చాడు, ఆనాటుబాంబులు డిమాండ్ చేస్తేనాకు తెలుసు వారికందిస్తూ విధ్వంసానికి విస్ఫోటనానికి పాటుపడుతున్నాడు అని వూపిరితీసుకున్నాడు రోషన్ అసిస్టెంటు ఆయాసపడటం చూసిబేలకు వేశాడు,

యెక్కడందాడు: యెలాపట్టగలిగారు. వేషాలు వేయగల డంటిరి ఫైటింగూ వచ్చునంటిరి:

బాసు రెస్పాన్సుకి అసిస్టెంటెంతో సంతోషించాడు.

చెప్తాసార్, బయోడేటా, మెడికల్ రిపోర్ట్ సాయంతో అంటూ ఫైల్ కాగితాలుతిప్పాడు.

కాన్సరువ్యాధి శరీరంలో దాగి వున్నట్టుగా మొహం మీదకుడివేపు బుడిపవున్నది. అతిగావాగటం వల్లర క్తపోటున్న దని తేల్చారు. అతను వాడే పదాలేచెప్తాయి పోటుయెక్కువే నని, డయాబిటిక్ వల్ల తూకం నూటయాభైకిదిగి గూళ్లుబయట పడ్డాయి. దానిమీద కిడ్నీ ట్రిబుల్ వస్తుంది దానికి తోడు అడపాదడపా గుండెపోటువచ్చినా యిన్నిటికీ తట్టుకో గలుగు తున్నాడని రిపోర్టు.

బాంబులు కావాలని వార్త అందిందిట, కాని బాంబులను పిడిడిమిల్లులో రవ్వపట్టేచోట బస్తాల వెనక గిన్నెలలోనూ దాచి వుంచాడట వాటిని నేర్పుగా చేరవేయాలని మిల్‌వర్కర్‌గా వేషంవేసుకుని సరిగ్గామిల్లు చేరబోతుండగా కుక్క కరిచింది, అనినేరస్థుని కాలు కట్టువున్న చోట చూపాడు అసిస్టెంట్- అది చూసినవారు అది పిచ్చికుక్కేమోనని తమనూ కరుస్తుందేమో నని రాళ్లురువ్వి తరిమితరిమి చంపగలిగారు కుక్కని.

ఈయన నియమించిన వర్కర్ యీయన్ని ఆటోలోవడేసి

తీసికెళ్ళి హాస్పటల్లో ట్రీట్‌మెంట్ మొదలెట్టించాడు మిల్లు దగ్గరున్న మరోమనిషి యిదంతా చెప్పాడు ఆటిప్‌వల్ల పట్టగలి గాము అని ఆగాడు.

అయన్ని కుర్చీలో కూచోనీయండి నించోలేకపోతున్నాడు డ్రింక్‌యివ్వాలి, ఆనక్కగదిలో సరంజామా వున్నది. అన్నాడు రోషన్.

ఆయన్ని కూచోబెట్టారుగానీ రివాల్వర్ అలాగేతాకించి పుంచారు.

ఫరవాలేదు పారిపోలేడు, పోడుగూడాను. నేనుకొన్ని ప్రశ్నలువేయాలి మీరాగదిలో కెళ్ళి విశ్రాంతి తీసుకోండి చాలా శ్రమించారు

వాళ్ళాయన్ని పోదా చేశారు వీధివాకిలి మూసి వచ్చారు తాళం వేయవద్దని సంజ్ఞద్వారా చెప్పాడు రోషన్.

ఆయనకి చల్లని డ్రింకు అందించి వాళ్ళుగదిలోకి వెళ్ళి తలుపులు దగ్గరగా వేసుకున్నారు.

అంతకచ్చకి కారణమేమిటి అంకుల్. అలాటి వారిని అసిస్టెంటుగా పెట్టుకున్నావేం అంకుల్? రోషన్‌కి యింకా అభిమానం ఆపేక్షా అంతరించక మార్ధవంగానే అడిగాడు.

సీలింగ్‌ఫాన్లు తిరుగుతూనే వున్నాయి.

గట్టి కారణమే వున్నదల్లుడా! మా అప్పమొహం చూసి నిన్ను మర్డర్ చేయించకుండా వదిలాను. మాఅప్ప బాగామేపేది నన్ను. అంతవరకు నేను మంచివాడిని డ్రింక్ సిప్ చేయ సాగాడు గజపతి. కొంత తేరుకున్నాడు, స్ట్రాంగ్ డ్రింకే అది మొహానముడతలు, అలసటా తగ్గితేటగా వున్నాడు,

అమండలాని కంతటికీ నేనే లీడర్ని నాతో సంప్రదిం చనిదీ యేపనీ నెరవేరదు ఓకోర్టు వ్యవహారమేమిటీ, భూముల అమ్మకమేమిటీ, లావాదేవీలు, దత్తులు, తాంబూలాలు పుచ్చు కోటం, స్వంతయెఫేర్సు నాచేతిమీదుగా జరగాల్సిందే నీపెళ్ళికి సంబంధం చూసింది నేనే ఆపెళ్లికొడుకుని దత్తుయిప్పించింది నేనే. పెద్ద ఆస్తి, గ్రామ మునసబుకి సంతుకలగలేదు సగోత్రీ కుడు, రూపసి. జాతకం బాగున్నదని చూపించి దత్తుచేసుకో మన్నా, చేసుకున్నాడు మునసబు ఈ అబ్బాయికీ అదేస్టేటస్ వస్తుంది గనక ఘనంగా పెళ్లిచేయాలని, మీనాన్నను వూదర పెట్టాను. నీ తండ్రి అంత పెద్దయెత్తున చేయలేననీ, డబ్బు లేదనీ ధరలు పడిపోతున్నాయనీ లబలబలాడాడు పెళ్లి ఆపేయ కుండా వడ్డీవ్యాపారినాకు తెలుసుగనక వడ్డీకి డబ్బు యిప్పిం చాను. పెళ్లెమో వైభవంగా జరిగింది. కాని అప్పు చెల్లుపెట్ట లేకపోయేప్పటికి వడ్డీ అసలూ కలిపి తడిసి మోపెడైంది ఆచిన్న చదువుఊ చాలు గుమాస్తావనులు చూపించగలను అప్లికేషన్లు పడేయించమన్నా, నన్ను తిట్టి యీసడించి, పెద్దచదువుల్లో సీట్లోచ్చాయని పట్నాలకి పంపాడు కొడుకుల్ని యీడాది పొడుగూనా కష్టించినా, భూమి పండుతుందీ పండదూ, ఆదా యం మిగలదు, కాని చదువులు తిండి పెడతాయి. అని ఆశా వాదిలాగా వాదించాడు నీతండ్రి అప్పులు తీరుస్తున్నాడని సంతోషిస్తుటే మళ్లీ అప్పు యిప్పించమన్నాడు ధరలుపడి పోయి డబ్బుమిగలక, పీకలవరకు అప్పుల్లో మునిగాడు. నెత్తి కొట్టుకుంటుంటే చూడలేక ఉన్న యకరం మాగాణీ, డాబా మా అక్క పేరపెట్టించాను అది స్త్రీధనమని ముట్టుకోరు కొడు

కులు సంపాదనపరులై తీరుస్తారని చెప్పేవాని, నీతండ్రి చేత ఐపి దాఖక్ చేయించింది నేనే అని గుండెమీద చేయివేసుకుని, గర్వంగాచూస్తూ డ్రింకుగుటకలు వేశాడు గజపతి.

మరి అంతసమర్థుడివీ. ముందాలోచన గలవాడివీ, నీది మిరపపరిటమంచి ధరపలుకుతున్నప్పుడు అమ్మవేయక నష్ట పోయావేం మామయ్యా! అంతా ధరపలుకుతున్నాదని అమ్మే స్తున్నారు నువ్వూ అమ్మేయవా? అని అడిగానునేను,

అప్పుడు నాచివరి చెల్లెలు ఆపదలో వున్నాదని వార్త అందింది. భర్తపోయాడు వాడూదత్తపుత్రుడే పుట్టినకొడుకూ యెనిమిదోయేట వడుగు చేయించుకుని పోయాడు. మొత్తం ఆస్తికి నాచెల్లెలు సుభద్రేవారసు రాలైంది. దాన్ని చంపితే ఆ ఆస్తి తమకు దఖలుపడుతుందని నాబావమరిది కన్నవారు దాని యింటికి నిప్పుపెట్టారు సరీగ్గా ఆనాడే ఆసమయంలోనే నేనింట్లోవున్నా నిప్పునార్పి, కేకలేసి వూరివారిని పోగుచేసి కల్పిట్సుని పట్టుకుని చితకబొడిచా నాచెల్లి సుభద్రికి నోయము దంటీ అన్న వున్నాడు గనక బతికింది అంతా సద్దుమణిగాక యిల్లు అమ్మకానికి పెట్టి చెల్లి సుభద్రను వెంటబెట్టుకొచ్చేప్పటికి ఆలస్యమైంది. చూశావా యెంతవ్యవహర్తనో. అప్పటికాల లస్యమై మిరపధర పడిపోయింది. అని విచారంగా అన్నాడు,

సరే ఒప్పుకుందాము సమయానికి వెళ్ళి చెల్లిని కాపా డావు ఇన్నొసెంట్, నిస్సహాయ స్థితిలో వున్న అమ్మాయిని బాగా యేడిపించి, భయపెట్టి పారిపోయేట్టు చేశావేం నీకేమి హాని చేసిందా అమ్మాయి నీదోవకెలా అడ్డుపడింది నేనేమి

చేశాను నామీదా పగబట్టినట్టున్నావే లేనిపోని మనఃక్లేశం కలిగించావు నిందిస్తున్నట్టు కాకుండా విషయం తెలుసుకుంటే మిస్టరీ విడిపోతుందనే ఐడియాతో అడిగాడు.

కింగ్‌పిన్, మిగిలిన డ్రింక్ గ్లాసెత్తి గొంతులో పోసుకుని ఒక్కగుక్కలో పొట్టలోకి పోనిచ్చి, గ్లాసు కిందబడేశాడు కుర్చీకి అనుకున్నాడు.

నువ్వు ఖిలాడీవనీ, నాగుప్పెట్లోయిమడవనీ మొదటే గుర్తించానిన్ను కొంతజాగ్రత్తపడినా చేయి జారిపోతువన్నట్టే కనిపించావు నీచదువు చివరిభాగం, నీతల్లివేపువాళ్ల సాయంతోనే ముగిసింది. నీకప్పుడే సంబంధాలొస్తున్నాయి నీకు తగిన సంబంధం చూడమన్నది మాఅక్క తెలిసినవారి అమ్మాయినే చూడమన్నది మళ్లా థాన్సు అందింది. నాషడ్డకుడు నీ చదువుముగుస్తుండగానే నీమీదకన్నేశాడు. నిన్ను యిల్లరికపు టల్లుడుగా తనకు స్వాధీనం చేయమని కమీషనిచ్చాడు మా అక్కకు అసూచ్ యిష్టమే కానిమాబావ అంగీకరించలేదు. నీవు ఆ భాగ్యవంతులకు దాసుడవౌతావనీ, నీక్షేమం కోసం తామంతా వారికి వెరవాల్సివస్తుందనీ వాధించాడు నేనూ మాఅక్కా నాషడ్డకు ఓముఠా బావ ఒక్కడూ వాడిని వోడించాలని పధకం వేస్తుండగా, నువ్వు మాఅందరి ఆశలూ అడియాసలు చేశావు దిక్కుమొక్కులేని దాన్ని వెంటేసుకుని తిరుగుతున్నావని? ఆర్తలందాయి. వ్యవహారం ముదిరి పోకముందు దాన్ని నీకందకుండా చేయాలి, దేవుడు మాపక్షమై ముఠాలోచేరాడు నీకుమంచి జాబ్ అందించి దూరానికి వెళ్లెట్టుచూశాడు ఆ అమ్మాయికి అశ్లీలలేఖలు నింద్యగ్రామ్యంలో వ్రాశాను లాభించలేదు.

ఇతరులచేత హడలెత్తించాను. నీమీదనిందలు వేసి ఫోటోలు చూపించమని అవసరమైతేతే డబ్బు అందిస్తే లాభిస్తుందని వని నెరవేరుతుందనితోస్తే అందించమన్నా ఖర్మ దాన్నితో లేయటానికి, పూదరపెట్టటానికి నాచేతి చమురువదిలింది.

కళ్లు పెద్దవి చేసి కోపంగా చూశాడు పిన్ని

ఇంకనీవా రోషన్! గోముఖవ్యాఘ్రం అన్నా. సరిపోదే మోనిన్ను మునిగిపోతున్న మీనాన్నను ఋణవిముక్తుడిని చేయటమేగాక, పాకెట్ మనీగూడా అందించసాగావు ఇంకెందుకు లొంగుతాడు బావ? అందుకని యిదిగాదువని అని చక్రం నీమీదికి తిప్పాను.

పోనీ అదీ మెచ్చుతాను అంకుల్! కాని ఒక్కనాడన్నా పిత్రార్జిత మాగాణిభూమి, పశువులు తోటా యెందుకు కోల్పొయావో ఆలోచించలేవా? పిండిమిల్లు నడిపేస్థితికెందుకొచ్చావూ? అని దీర్ఘంతీశాడు. రోషన్.

అదినీకెందుకు రారోషన్ మీనాన్నను ఆదుకున్నట్టు నన్ను ఆదుకున్నావా? పంజరంలో వుంచాలని చూస్తే యెగిరిపోయావే అని చిరాకు పడ్డాడు పిన్ని,

తెలుసు కుందామని అడిగాను,

అహం బాగా లేచింది పిన్నికి నిటారుగా కూచున్నాడు.

కచ్చపట్టానంటే రోషన్! నీనా అనే భేదం చూడను రైతులయేదీ, పనివాళ్ళ యెదీ, కూలీలయెదీ, లొంగి వెర

వనివారికి భవిష్యత్తులేకండా నష్టపోయేట్టుచేసేదాకా నాకు నిద్రపట్టను వాళ్లుబాగుపడగూడదు. నాసంగతి నేను అలోచించను కచ్చతీరాలి అంతే.

రోషన్ జాలిగా విచారంగా మామవంకచూశాడు చెంవను చెయ్యి అర్చి, మోచేయి బల్ల కానించి అడిగాడు.

అంత జీనియస్సువీ, పట్టుదలగలవాడివీ పట్టు బడ్డావేం? పట్టుబడతానను కోలేదాయెన్నడూ

మజుందారు నెవ్వుడు పట్టగలిగారుటా? తిండీ బలమూలేక జబ్బుపడి వున్నప్పుడు పట్టగలిగారు. నెపోలియన్ని సైన్యమూ ధనమూలేనప్పుడు ఓడించగలిగారు అలాగే నన్ను నూ. హాస్పటల్లో బెడ్‌మీదుండగా పట్టుకున్నారు వూళ్లు ముట్టిస్తున్నప్పుడు, పొగరాజేస్తున్నప్పుడు పట్టగలిగారా? హిహిహి అని విషపునవ్వు నవ్వాడు కింగ్‌పిన్,

విచారంగా అన్నాడురోషన్ కానీ అటువంటి రోజు ఒకటి వస్తుందేమోనని యెన్నడూ అనుకోలేదా అంకుల్! పీడితులను పీడించేవారినుండి, వారిపీడనుండి కాపాడాలని, అన్యాయాలను దోపిడీని అరికట్టాలని మజుందార్ ప్రమాదకరమైన బాట తొక్కడు వ్యక్తిగతలాభంకోసంగాదే కచ్చతీర్చు కోవాలనిగాదే ఇంకనెపోలియనా? మిలిటరీ జీనియస్ పొగపెట్టటంలో గాదు అంకుల్.

గజపతి యేమి చెప్పేవాడోగాని, దగ్గరగా మూసివున్న తలుపుల అవతల బూట్లు చప్పుడూ తలుపులు విడిపడటం, రక్షణశాఖవారూ న్యాయశాఖా రావటం జరిగింది.

ఒక ఆఫీసర్ సెల్యూట్ కొట్టాడు.

ఒకమనిషి ప్రమాదస్థితిలో వున్నాడుసాల్! శ్మశానానికి కొద్దిదూరంలో మందుపాతరపేలింది ఆమనిషి ఆటుగా వస్తూ ప్రమాదానికి గురి అయినాడు పడిపోయినాడు తెలివివున్నా ది ఫస్టుయెయిడ్ చేయిస్తూ అడిగితే, యితను తండ్రి అవుతాడని వివరాలు చెప్తూ హాస్పటల్లో వున్నాడని చెప్పాడు జాడతీస్తూ వస్తుంగా దోవలో యితనివల్ల మోసపోయినవారు మాతో కలి శారు. తాముగుర్తించగలమన్నారు ఒకహత్యా నేరంలో గూడా వున్నా దితను. ఆ భర్త తన భార్యా యెలాలూర్ చేయబడింది చెప్పి దుఃఖిస్తూ మాతోవచ్చాడ వార(తా వరండాలో నిలబడివు న్నారు మరోచోట కారుబాంబు పేలింది ఆకేసూ విచారిస్తుండగా యిద్దరులాంగారు ఆనేరస్థులూ యితన్ని పేర్కొనారు అదంతా పథకం వేసింది యితనేవని అంటున్నారు. లోపలికి తెమ్మ న్నారా వారిని. అన్నాడు అటెన్షన్‌లో నిలబడి.

రాజేష్‌రోషన్ ఆశ్చర్యపోతూలేచి నిలబడి తలవూపాడు బిలబిల మని లోపలి కొచ్చిన వారిలో యిద్దరు సివిలియమ్సె కింగ్ పిన్నును చూసి పుద్రేకపడి అడిగారు.

యేవీ పర్మిట్లు? పోనీ డబ్బు వాపస్ చేయి గజపతి పని నెరవేరపోతేమాస్లే.

ఇద్దరు న్యాయవాదులు తమజేబుల్లోంచి ఫోటోలు తీసి చూశారు పిన్నునూ చూశారు ఈయనేనండి. అంటూ రోషన్‌కి ఆచిత్రాలందించారు వారి క్లయంట్స్ మోసపోయినవారు.

గదితలుపులు తీసుకుని అయిదుగురు అనుచరులూ వచ్చారు. మెహలువుబ్బి యెర్రగా వున్నాయి నవ్వునొక్కి పట్టటం వల్లకావచ్చు. డ్రింక్ వల్ల కావచ్చు.

మాపనిసుగమంచేశారుసార్ థాంక్స తీసికెళ్తాం అంస్య మౌతున్నది. అని అరెస్ట్ వారంట్ చూపాడాఫీసరు.

విచారంగా చూస్తూ తీసికెళ్ళండి నా పనీసుగమమైంది నా అంతట నేనే మీ చేసే అవపరం లేక పోయింది.

కింగ్ పిన్నును యిద్దరు భటులు లేవదీసిపట్టుకుని తీసి కెళ్లారు. తక్కినవారూ నిర్గమించారు.

రాజేష్ రోషన్ నిట్టూర్చాడు.

గొప్ప హోటల్లో రోషన్ పాంవులంటి తన అసిస్టెంట్సుకి డిన్నర్ యేర్పాటుచేశాడు వారు మాట్లాడుకోటానికి వీలుగా మూలగా అరేంజ్ చేశాడు. యజమాని. రోషన్ ఆర్డరిచ్చాడు. మొదట మిరియాలపొడిచల్లిన అప్పడాలూ టొమేటో సూప్ చిక్కనిదీ గాజుగిన్నెల్లో యెదురుగావచ్చాయి.

మీరేం యెక్స్‌పెక్ట్ చేస్తున్నారో తెలుసుకుందాము. నేనే చీటిలమీద వ్రాసివాజులో వుంచుతాను మడత పెట్టివుంటాయి, మీరు లాటరీలాగా తీయాలి అన్నాడు రోషన్ డిన్నర్ మొద లెట్టారు.

యిస్సర్. అని అప్పడం సూపులో ముంచితినసాగారు. చాలారుచి సూపు. నాలుకా గొంతూ తృప్తి పడుతున్నాయి, నవ్వుతూ ఒకరినొకరు చూసుకున్నారు.

పెద్దబేశ్రిల్లో వేడివేడి భోజనం వచ్చేసింది. వెజిటబుల్ వలావ్, కూర్మా, పుల్లిపాయపెరుగు వచ్చడి, దొండవేవడం వంకాయా, కాబేజీకూర చారూ, సాంబారూ వవ్పు. రెండువూర గాయలు, నెయ్యిపెరుగు, స్వూన్ షోర్క్.

అవికానిస్తుండగా వైట్రైస్ వచ్చింది టు స్వీట్స్.

ఉత్సాహం, వంతోషం. డ్యూటీ డ్యూటీస్! యెన్నాళ్లొ యె విందుభోజనం చేసి? వరుగులు తీయాలి వేళ్లికితిండే అమరదు. దొరికిందితినాలి ఒళ్లొ కాగితంరుమలా తింటూనే చెప్పారు ఒకరి తరవాత ఒకరు,

నాకు యినాగురల్ పైట్లో వెళ్ళిరావాలని యెన్నాళ్లించో కోరికసార్.

నాకు మార్షఆర్ట్స్ నేర్చిన అమ్మాయి కావాలిసార్. కట్నం కానుకా అడగను నాకింకాపెళ్లికాలేదు రెండోవాడు తలెత్తకుండా అన్నాడు.

నాకు ఫిల్మ్‌లో చిన్నపాత్ర కావాలిసార్ జాబ్‌వదల్ను వైట్‌రైస్‌లో సాంబారూ వవ్పుకలిపి స్వూన్‌తో తింటున్నాడు నాలుగోవారు మూరువడ్డన వస్తే వద్దంటున్నాడు, నాలుగోవాడు నాకువ్యాపారం పెట్టుకోవాలని వున్నదిసార్ అవ్పుయిప్పించి నా సరే నాకుడబ్బులేదు, యీజాబ్‌నచ్చలేదు నాఫాదర్ తన వరపితిపువయోగించి నేను సెలెక్టు అయెట్టుచూశాడు అని స్వీట్ అందుకున్నాడు గులాబ్ జామున్,

వహదేవుడనే అయిదవ అనుచరుడన్నాడు

నానెల్లికి బుద్ధిమంతుడైన జాబ్‌లో వున్నావరుడు కావాలి సార్! దాన్ని కంట్రోల్ చేయలేక ఛస్తున్నాను పెళ్ళిచేసి పంపేయాలని వున్నది యెవరూ అందలేదు ట్రైమూలేదు తల్లిదండ్రులూ లేరుమేమిద్దరమే అన్నాడు నిదానంగా,

డిన్నర్ బాగుందంటూ కడుపారాతిన్నారు ఐస్‌క్రీమ్ బీడా సోపూ,

చాలాచిన్న కోరికలు మీవి గొంతెమ్మ కోరికలుకోరతారనుకున్నాను ఇంక చీట్లుతీయండి అనిరోషన్ తానూ చేయాముతీ తుడుచుకుని గాజుగిన్నె మధకిలాగాడు,

డిన్నర్‌టేబిల్‌కి అటు ముగ్గురూ యిటూ యిద్దరూవున్నారు నవ్వుతూ సంశయిస్తూ ఒక్కొక్కరే చీటీతీసున్నారు యెవరిచీటీ వారు విప్పిచదివి, సంతోషంతో, కృతజ్ఞతతో రాజేష్‌రోషన్ వంక చూశారు,

మీకెక్కరా తెలుసుసార్ మాకక్కవాల్సినవేఅందిస్తు వ్రాశారే అన్నారు,

ఆల్ మై టీని వేడుకుని వ్రాయమన్నాను, ఆయన మిమ్మల్ని సంతోష పెట్టాలనుకుని, వ్రాశాడు నేను వ్రాయలేదు సరిగా చూడండి అవిఫొక్స్ చీట్లు హెవెన్‌నించి వచ్చాయి అనిలేచాడు రోషన్.

-(•)-

5244
శ్రీకాకుళం